# నిండు జీవితం కోసం పోలియో చుక్కలు వేయించాలి

- మార్చి 3న పోలియో చుక్కలు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



(వివరాలు 2లో)

కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 25 ఫిబ్రవరి 2024 | 9 పేజీలు



## వన దేవతలకు
# జన హారతి

సూర్య కాల్వ శ్రీరాంపూర్

2లో

- జనం నుండి వనంలోకి ప్రవేశం
- తనివి తీర మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- కంకవనంతో ప్రారంభమై వన ప్రవేశంతో ముగిసిన జాతర





## కొండగట్టులో వరుస ఘటనలు
# జరుగుతున్న చర్యలేవి

- కొండగట్టు ఆలయ ఉద్యోగి చేతివాటం
- కంచె చేను మేస్తే ఎవరు బాధ్యతలు
- పట్టించుకోని దేవదాయ శాఖఅధికారులు

సూర్య మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో తరచూ దొంగతనాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని భక్తులు ప్రజల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. వివరాలలోకి వెళితే మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ప్రతిరోజు భక్తులతో కిటకిట లాడుతోంది. ఇందుకు తగ్గట్టుగానే ఆలయానికి ఆర్థిక వనరులు సమకూరుతున్నాయి.. కాగా గత కొద్ది నెలల క్రితం ఆలయంలో హుండీ ఆదాయము లెక్కింపులో ఆలయ ఉద్యోగి డబ్బులు దొంగిలించారు. ఈ ఘటనపై అధికారులు విచారణ జరిపి వెంటనే అతన్ని సస్పెండ్ చేశారు.. మరువక ముందే కొండగట్టు ఆలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న (మిగతా 2లో)

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో
# బిజెపిని గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి
- 'ఖని' కి చేరిన బిజెపి విజయ సంకల్ప యాత్ర

సూర్య-గోదావరిఖని:

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించుకుందాం అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న విజయ సంకల్ప యాత్ర శనివారం గోదావరిఖని పట్టణానికి చేరుకుంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లే కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ యాత్రలో ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలు మూడు నెలల్లోనే ఇదేమి ప్రభుత్వం అనే ప్రశ్నించే స్థాయికి రావడం (మిగతా 2లో)



# ఈనెల 26 నుండి రెండవ విడత ప్రజాహిత యాత్ర

- హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ నుండి ప్రారంభం
- బిజెపి శ్రేణులు యాత్రను సక్సెస్ చేయాలి
- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రం నుండి ఈనెల 26 సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ రెండో విడత ప్రజాహిత యాత్రను ప్రారంభిస్తారని, హుస్నాబాద్ నియోజకవర్గం లోని బిజెపి శ్రేణులు , ప్రజలు యాత్రను సక్సెస్ చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కోరారు. శనివారం ఆయన కరీంనగర్లో రెండవ విడత ప్రజాహిత యాత్రను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు సగటున 10 గ్రామాల్లో



పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేశామన్నారు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో బండి సంజయ్‌కు (మిగతా 2లో)

# వన దేవతలకు... జన హారతి

**- జనం నుండి వనంలోకి ప్రవేశం. - తనివి తీర మొక్కులు చెల్లించుకున్న భక్తులు.**

**- కంక వనంతో ప్రారంభమై వన ప్రవేశంతో ముగిసిన జాతర.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రెండేళ్లకోసారి తెలంగాణ యావత్ ప్రజానీకం కుటుంబ సమేతంగా జరుపుకునే సమ్మక్క సారలమ్మల వనదేవతల పండుగ శనివారంతో ముగిసింది. తెలం గాణ ప్రజల ఆరాధ్య దైవమైన వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను తనివితీర దర్శించుకుని భక్తజనం పర వశం పొందారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జం పేట, పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో జాతరలు జనసంద్రంగా తలపించాయి. పోటెత్తిన భక్తులు ఎత్తు బంగారము పంచి పెడుతూ, ఎదురుకోళ్లను అప్పగిస్తూ, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గత ఐదు రోజుల నుండి సమ్మక్క సారలమ్మ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్, తన సిబ్బంది తో తగు చర్యలు తీసుకున్నారు. జాతర ఉత్సవాలను స్థానిక తాహాసిల్దార్ ఎండి జాహెద్ పాషా, ఎంపీడీవో కలకోటి రామ్మోహన్ చారి లు పరిశీలించారు. శనివారం సాయంత్రము ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సమ్మక్క సారలమ్మలను వన ప్రవేశం చేశారు. రెండేళ్లకు ఒకసారి వచ్చే వన దేవతల జాతర నాలుగు రోజుల క్రితం కంక వనముతో ప్రారంభమై నేటి అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగిసింది.ఈ సందర్భంగా జాతరల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 21న ప్రారంభమై నేటి అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని, జాతరకు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతరల నిర్వహణకు సహకరించిన పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, వైద్యశాఖ, దేవాదాయ శాఖ లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, యువకులకు జాతర కమిటీ సభ్యులు ,అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ లు ఉయ్యాల అశోక్ గౌడ్, శ్రీపతి మొగిలయ్య గౌడ్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్ గౌడ్,ఎంపీటీసీ లు గూడెపు జనార్దన్ రెడ్డి, సుముఖం నిర్మల మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు పుప్పాల నాగార్జున రావు, అరెల్లి సుజాత రమేష్, ఒరుగంటి కొమురయ్య గౌడ్, సిరికొండ కొమురయ్య, అయిత శ్రీనివాస్, నక్కల రాజమల్లు, మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, జాతర కమిటీ వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ కోశాధికారి రామిడి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు వీరగోని సదయ్య గౌడ్, చిలువేరు గణపతి, జంగా సుఖేందర్ రెడ్డి, చలిగంటి రామచంద్రం, నక్కలగిరి, గోపగోని రాజయ్య గౌడ్, ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, జంగా తిరుపతి రెడ్డి, జంగ రమణారెడ్డి, నక్కల కొమురయ్య, సిరికొండ అశోక్, ఉయ్యాలసాగర్, కొండా శ్రీనివాస్, జాతర కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మరో మరో మోసపోవద్దని అయన ప్రజలను కోరారు. గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దేశంలో విధ్వంసంతో కూడిన భయానక పరిస్థితులు ఉండేవని, ప్రధాని మోదీ సుపరిపాలనలో దేశ భద్రత, అభివృద్ధి, సంక్షేమం లాంటి సంకల్ప నిర్ణయాలను తీసుకున్నారని వివరించారు. ఉగ్రదాడులు, మతకల్లోలాలు, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని సమూలంగా కూకటి వేళ్ళతో పెకిలించిన ఘనత మోదీకే దక్కుతుందని అన్నారు. గతంలో దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కూటమి అవినీతి, కుంభకోణాలతో తాండవం చేసిన సందర్భాలను ఆయన గుర్తించారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటైన, వారిపై సమగ్ర విచారణ జరుపుతూ, వ్యవస్థలను అంతర్గతంగా బలోపేతం చేస్తూ, కుంభకోణాలకు, అవినీతికి తావులేని పారదర్శక పాలన అందించిన ఘనత మోదీకే దక్కుతుందని అన్నారు. దీంతో విపక్షంలో ఉన్న అవినీతిపరులు, దళారులు బిజెపి ప్రభుత్వంపై అనవసర నిందారోపణలు చేస్తున్నారని, అవినీతి పరుల భరతం పడుతం పట్టడంలో ఎలాంటి సందేహం అవసరం లేదని చెప్పుకొచ్చారు. పదేండ్ల ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో మోదీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, కేసిఆర్ కాళేశ్వరం పేరు చెప్పి లక్షన్నర కోట్ల రూపాయలు మింగితే, నూతనంగా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచిన 3 నెలల నుండి వాడు దొంగ.. వీడు దొంగ... అంటూ కాలం వెళ్లదీస్తూ, డబ్బులు సంపాదించుకుం దాం అనే యావ తప్ప ప్రజలకు ఏం చేస్తున్నాం అనే దానిపై స్పష్టత లేదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ప్రభారి కొప్పు బాష, రావుల రామ్ నాథ్, జిల్లా అధ్యక్షు లు చందుపట్ల సునీల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జాతీయ నాయకులు ఎస్.కుమార్, సీనియర్ నాయకులు బల్మూరి వనిత, మెరుగు హనుమంతు గౌడ్, వడ్డేపల్లి రాంచందర్, రావుల రాజేందర్, క్యాతం వెంకటరమణ, గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, జక్కుల నరహరి, అయోధ్య రవి, తోట కుమారస్వామి, పైతరి రాజు, కోమల్ల మహేష్, మిట్టపల్లి రాజేందర్, మాతంగి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితం కోసం పోలియో చుక్కలు వేయించాలి

**- మార్చి 3న పోలియో చుక్కలు - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పిల్లల నిండు జీవితానికి 0–5 ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు కార్యక్ర మంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు మార్చి 3న ఏర్పాటు చేసే పోలియో కేంద్రాల్లో పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు. తదుపరి రెండు రోజుల పాటు సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వేయాలని, జిల్లాలో వంద శాతం 0–5 చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. జిల్లాలో 62 వేల 700 మంది 0–5 వయసు గల పిల్లలు ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 400 పోలియో బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు, పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొనే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లకు త్రాగునీరు, భోజన సదుపాయం మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు కల్పించా లని అదనపు కలెక్టర్ ఆదేశించారు. దూరప్రాం తాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పల్స్ పోలియో చుక్కలు వేయుటకు బస్టాండ్లు, రైల్వే స్టేషను, ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో టాం–టాం ద్వారా పోలియో కార్యక్రమం నిర్వహించే తేదీలు, బూత్ వివరాలు ప్రజలకు తెలియ జేయాలని, మైక్ ల ద్వారా గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో కార్యక్రమం గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం మార్చి 3న ఆదివారం ఉన్నందున పోలియో బూత్ లను ముందుగానే సిద్ధం చేసి బూత్ లలో నీటి వసతి, కుర్చీలు, ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో, మున్సిపాలిటీలలో ఎక్కడెక్కడ బూత్ లు ఏర్పాటు చేశారనే సమాచారాన్ని ప్రజలకు ముందుగానే తెలియజేయాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్ ఇతర రద్దీ ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్ లను ఏర్పాటు చేసి బూత్ వివరాలు, తేదీ, సమయం అన్ని వివరాలను తెలియపరచాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్. మధు మోహన్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్లు ఏ.వెంకటేష్, వేణు మాధవ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కృపా బాయ్, టిఎస్ ఆర్టిసి అధికారులు కె.ఆర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధి రాజగోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 26 నుండి రెండవ విడత ప్రజాహిత యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

యాత్రకొనసాగుతుందన్నారు. 26 నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాలలో ప్రజా హిత యాత్ర ను ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనసాగిస్తారన్నారు. తొలిరోజు కోహెడ మండలంలో ప్రారంభమయ్యే యాత్ర తీగలగుంటపల్లి, గోటమిట్ల, నారాయణపూర్, విజయనగర్ తోపాటు చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి, చిన్న ముల్కనూర్, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల్లో ఎంపీ బండి కుమార్ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రెండోరోజు హుస్నాబాద్ రూరల్ మండలంలోని మహ్మదాపూర్, నాగారం, పోతారం, హుస్నాబాద్, పందిల్ల, గోవర్ధనగిరి, రామవరం, అక్కన్నపేట, అంతక్కపేట, కట్కూర్, మల్లారం, కొత్తకొండ గ్రామాల్లో యాత్ర కొనసాగుతుందని, 3వ రోజు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో, 4, 5 రోజుల్లో ఇల్లందకుంట, జమ్మికుంట రూరల్, జమ్మికుంట టౌన్, హుజూరాబాద్ రూరల్ మండలాల్లో 6వ రోజు సైదాపూర్, వీణవంక మండలాల్లో ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర జరుగుతుందన్నారు .

## కొండగట్టులో వరుస ఘటనలు జరుగుతున్న చర్యలేవి ?

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్ అనే ఆలయ ఉద్యోగి ఆలయ పరిధిలో ఉన్న దుకాణ సముదాయాల నుండి డబ్బులు వసూలు చేసి దేవాదాయ శాఖ రసీదులను వ్యాపారస్తులకు ఇచ్చి వచ్చిన డబ్బులను ఆలయ ఖాతాలో జమ చేయాల్సి ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా రూ..37 లక్షల80 వేలు తన స్వంతానికి వాడుకున్నారు.. ఈఘటనలు కాకుండా గతంలో డబ్బుల తోపాటు బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఘటనలు కూడా ఎన్నో జరిగాయి.. ఇలా వరుస ఘటనలు జరుగుతున్న సంబంధితఅధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని భక్తులు ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ



**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థు లకు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్లా శ్రీనివాస్ బాబు జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పరీక్షల సామాగ్రిని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదవ తరగతి లో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమరాజు కనకరాజు కాంగ్రెస్ నాయకులు పార్టీ మండలఅధ్యక్షుడు చింతపంటి రామస్వామి రాష్ట్ర కమిటీ సభ్యులు గొట్టె ప్రభాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్యరాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన బత్తిని నాగరాజు గౌడ్(26) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై అజయ్ తెలిపారు.ఆయన వివరాల ప్రకారం ఈనెల 20 రోజున రాత్రి 10:30 గం. కు మృతుడు బత్తిని నాగరాజు అనునతడు తన బుల్లెట్ బండి వెనుక తన స్నేహితుడైన సిరిపురం చరణ్ ను (కుమ్మరిపెల్లి) ఎక్కించుకొని ఉప్పుమడుగు నుండి రాయికల్ కు వస్తుండగా మార్గమధ్యలో అయోధ్య శివారు లో మృతుడు బత్తిని నాగరాజు తన బుల్లెట్ మోటారు సైకిల్ ను అతివేగంగా నడిపి, అదుపు తప్పి కిందపడగా చికిత్స ఇరువురిని వైద్యయ నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ ఉండగా శుక్రవారం మెరుగైన చికిత్స కోసం మృతుడు బత్తిని నాగరాజు ను హైదరాబాద్ తరలిస్తుండగా రాత్రి మార్గమధ్యలో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి తల్లి బత్తిని విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీని సన్మానించిన కృష్ణారావు

**సూర్య, మెట్ పల్లి టౌన్:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లు గా శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సభ్యులుగా సభా సంఘం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మూసి వేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రైతు కండువాతో కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారావు కమిటీ ముందు మాట్లాడుతూ గత పది



మాసాలుగా తాము ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని గ్రామాల రైతులను, ప్రజలను కలుపుకొని ప్రతి నెల ఇరవై రెండవ తారీఖున ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించి నిరసన తెలియజేస్తున్నామని తెలిపారు. అలాగే ఫ్యాక్టరీ మూసి వేసిన దానికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరిస్తున్నామని కృష్ణారావు సభా సంఘానికి తెలియజేశారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం సభా సంఘాన్ని నియమించడం సంతోషమని అని అన్నారు. ఈ సభా సంఘం ఈరోజు బోధన్ ఫ్యాక్టరీని సందర్శించడం, వచ్చే నెలలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని కూడా సందర్శించనుడం పట్ల గత ప్రభుత్వం మూసివేసిన చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తుందని నమ్మకం తమకు ఉందని కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, పుంద్రా శ్రీనివాసరెడ్డి, వెంకట్ రెడ్డి, పరుమండ్ల సత్యనారయణ, షెక్ మహమ్మద్, డబ్బా రమేష్, అడేపు రమణ తదితరులు పాల్గొన్నారు.




## మెడికల్ కళాశాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి..

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
మెడికల్ కాలేజీ, వసతి గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం రోజున జగిత్యాల పట్టణంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల



నిర్మాణం, బాలుర, బాలికల వసతి గృహాల భవనముల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అవసరమైన ముడిసరుకు తెప్పించాలనీ, సమయానికి నిర్మాణ పనులు పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఆర్డీఓ శ్రీనివాస రావు, మునిసిపల్ కమీషనర్ అనీల్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.




## టాలెంట్ టెస్ట్ లో ఉత్తీర్ణులకు బహుమతుల ప్రధానం

**సూర్య జగిత్యాల టౌన్**
జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో ఏ ఐ ఎస్ ఎఫ్ 10 టాలెంట్ టెస్ట్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ ఫంక్షన్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులను సత్కరించారు. ముఖ్యఅతిథిగా ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ట్రాస్మా అధ్యక్షుడు శ్రీధర్‌రావు, మోటివేషనల్ స్పీకర్ బొండ్ల రాజేందర్. అన్ని పాఠశాలల కరస్పాండెంట్లు, హెడ్ మాస్టర్లు, పాఠశాలల నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి మట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించి మీ తల్లిదండ్రులను, పాఠశాలకు జిల్లాను గర్వించేలా చెయ్యాలి జీవితంలో విజయవంతమైన వ్యక్తిగా తీర్చిదిద్దాలన్నారు. మీరు తక్కువ మార్కులు సాధిస్తే చింతించకండి జీవితం ముగిసిపోదు ఇప్పుడు మీ నైపుణ్యాలు. మీ ప్రతిభను చూపించండి అన్నారు. కార్పొరేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల కోసం వస్తే వాటిల్లో చేరవద్దని కోరారు. ప్రభుత్వం పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు ఏఐఎస్‌ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, జిల్లా ఉపాధ్యక్షుడు సంజయ్, పట్టణ అధ్యక్షుడు శివ సాయిరెడ్డి, రాహుల్, నాగరాజ్, విజయ్ కుమార్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**సూర్య- కోరుట్ల**
పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ప్రారంభమై 30న ముగియనుండడంతోకోరుట్ల పట్టణముతో పాటు మండలంలో 9 పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాధికారి ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి గంగుల నరేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలకు సంబంధించిన చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, అడిషనల్ డిపార్ట్మెంటల్ అధికారులు, వెహికల్ ఇన్చార్జీలు, కస్టోడియంలను నియమించినట్లు ఎంఈఓ తెలిపారు. పట్టణంలోబాయ్స్ హై స్కూల్ ,గౌతమ్ మోడల్ స్కూల్ ,జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, గౌతమ్ హై స్కూల్, గౌట్ హైస్కూల్ ,కేరళ హై స్కూల్ ,జిల్లా పరిషత్ హై స్కూల్ ఐలాపూర్ ,జిల్లా పరిషత్ హై స్కూల్ మాదాపూర్, పట్టణములోని ఎస్ ఎఫ్ ఎస్ హైస్కూలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## సీసి రోడ్లు,డ్రైనేజి నిర్మాణ పనులకు భూమి పూజ

**సూర్య మల్లాపూర్**
మండలంలోని పాతధామరాజ్ పల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు భూమి పూజ చేసారు. ఈ సంధర్బంగా ఆయన



మాట్లాడుతూ.. ప్రజా అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. కోరుట్ల నియోజక వర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్లాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ ఎంపీటీసీ మరిపెల్లి సత్తమ్మ మల్లయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల్ అధికార ప్రతినిధి బోయిని హన్మాండ్లు, పిఎసిఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, కొత్తూరి రాజారెడ్డి, సామ రాజారెడ్డి, చిన్నారెడ్డి, గడ్డం నరేష్, గడ్డం రాజేందర్, ఆరేళ్ల ఎల్లా గౌడ్, ఆడెపు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఆడెపు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

**సూర్య- కోరుట్ల**
విద్యార్థులు ఎంచుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్



కుమార్ అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన రంగు దే వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధత కలిగిన వారికి ఎల్లప్పుడూ విజయం వెన్నంటే ఉంటుందని ,వాటితోనే మనిషి వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ మాట్లాడుతూ లక్ష్యసాధన కోసం కృషి చేసే విద్యార్థులను శ్రీ అరుణోదయ కళాశాల ఎప్పుడు ప్రోత్సహిస్తుందన్నారు .క్యాంపస్ రిక్రూట్మెంట్ లో కళాశాల ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తుందన్నారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ లో భాగంగా కళాశాల విద్యార్థులు మల్టీ వేషం కంపెనీలలో చాలామంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారని వారిని అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘ నాయకులు బండి మహాదేవ్ ,సత్యనారాయణ, వెంకటేష్ ,కొత్త రాజకుమార్, పోతని భవాని ,నవీన్ ,బట్టు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవిదాస్ జయంతి వేడుకలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**
పట్టణంలోని మోచి సంఘం ఆధ్వర్యంలో శని వారం మోచి కుల దైవం అయిన సంతు రవిదాస్



647 వ జయంతి సందర్భంగా పలు మాడవీధులలో ఊరేగింపుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ కీర్తి శకం 1377లో కాశీ వద్ద ఉన్న సిర్ గోవర్ధనాపురంలో మాఘ పూర్ణిమ రోజున జన్మించిన సంతు రవిదాస్ తన భక్తి గీతాలతో భక్తి ఉద్యమానికి తెరతీసి ఎందరినో ఆధ్యాత్మిక మార్గంలో నడిపించారని తెలియజేశారు. కులం పేరుతో అసమానతలు, అంటరానితనం తీవ్రంగా ఉన్న రోజులవి అటువంటి సమయంలో రవిదాస్ భక్తి భావనలు తన కవిత్వాల, పాటలతో మన దేశానికి, ప్రపంచానికి దిశా నిర్దేశాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోచి సంఘం అధ్యక్షులు చింతకింది భూమయ్య, కొండేపు దశరథం, బైరి రాజేశ్వర్, రాము, బోగ్రోళ్ళ చందు, కొండ్లెపు శ్రీనివాస్, చింతకింది అంజయ్య, నారాయణ, సాయిలు, బైరి రాములు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుపై ఎస్ టి యు హర్షం

**సూర్య జగిత్యాల టౌన్**
జీవో ఎంఎస్ 317 లో జరిగిన లోపాల సవరణకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు పై ఎస్.టి.యు టి.ఎస్ హర్షం వ్యక్తం చేసింది.జీవో ఎంఎస్ నెంబర్ 317 డిసెంబర్ 6 , 2021 ద్వారా కొత్త జిల్లాల ప్రకారం ఉపాధ్యాయుల విభజన జరగగా, జీవో నెం 317తో ఉపాధ్యాయ దంపతులకు, కొంత మంది ఉపాధ్యాయులకు స్థానికత ప్రశ్నార్థకం అయ్యింది. గత కొంత కాలంగా ఎంతో మంది ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన, ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జీ ఓ 317 లోపాల సవరణకు మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తూ జీవో ఎంఎస్ నెం 292 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రివర్గ ఉప సంఘం సాధ్యమైనంత త్వరగా తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## కమిషనర్ కి సన్మానం

**సూర్య, మెట్ పల్లి టౌన్**
పట్టణంలోని నూతన మున్సిపల్ కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన టి మోహన్ ని శనివారం పట్టణ మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా అధ్యక్షులు ఖుతుబోద్దిన్



పాషా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనముగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం షబీబరాత్ పురస్కరించుకొని పట్టణంలోని అన్ని మస్జిద్ చుట్టుపక్కల అలాగే కబ్రిస్తాన్లో అదనపుగా లైట్లు బిగించాలని కమిషనర్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీలు, ఉపాధ్యక్షులు ఫారుక్ అలీ,మిర్జా, మహమ్మద్ షకీల్, మహమ్మద్ సాజిద్, రహీముద్దీన్, సమియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్లో ఆమోదం పొందిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

### - కలెక్టర్ కు ఎమ్మెల్సీ లేఖ

**సూర్య జగిత్యాల**
జగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్ ను కలిపే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శనివారం లేఖ రాశారు. జగిత్యాల మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా క్రమబద్ధంగా నిర్మాణాలు చేపడంతోపాటు, రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం గతంలో మాస్టర్ ప్లాన్ ఆమోదించింది. మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా తులసి నగర్, ధరూర్ క్యాంప్ అంతర్గాం వైపు నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలను బీట్ బజార్ వైపు వెళ్లకుండా ఎల్.ఎల్ గార్డెన్ నుంచి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డును లింక్ చేసే విధంగా 60 ఫీట్ల రోడ్డు విస్తరణ ఆమోదించారు. రోడ్డు విస్తరణ కోసం గతంలో జగిత్యాల మున్సిపల్ వైపు నుండి ఏ విధమైన రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన పెగ్ మార్కింగ్ చేయ బడ లేకపోవుటచే ఒక విధంగా మున్సిపల్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వహించారు. ప్రతిపాదిత రోడ్డుకు ఆటంకాలు ఏర్పరిచే విధంగా అక్రమ నిర్మాణాలు కూడా నిర్మించారు. గతంలో మాస్టర్ ప్లాన్లు ఆమోదించిన 60 ఫీట్ల రోడ్డు అలైన్మెంట్ కు సంబంధించి పెగ్ మార్కింగ్ చేపట్టడంతో భవిష్యత్తులో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా, రోడ్డు నిర్మాణంతో ప్రజలకు సౌకర్యం కలుగుతుంది. తక్షణమే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ ప్రతిపాదిత పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, కోరుట్ల టౌన్ :**
పట్టణంలోని సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం Town-5 ఫీడర్ పై గల భీమునిదుబ్బ, హాజీపుర, సాయిరామ్ పురకాలని,సాయి బాబా మందిరం, మాదాపురు కాలనీ, వెంకట సాయినగర్,పాలి టెక్నికుకాలేజీ ప్రాంతాలలో ఉదయం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు.

# సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ ల ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య ముత్తారం**



ముత్తారం సహకార సంఘం చైర్మన్ గా అల్లాడి యాదగిరి రావు, వైస్ చైర్మన్ గా ఎలువాక కొమురయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సహకార సంఘం అధికారి శ్రీమాల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ లను కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు కొంకటి మల్లయ్య, అల్లం గోవర్ధన్. అల్లాడి యాదగిరి రావును చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా ఎలువాక కొమురయ్య లను ప్రతిపాదించగా మిగతా డైరెక్టర్లు గుజ్జ గోపాల్ రావు, అల్లం నిర్మల, మద్దెల వెంకటలక్ష్మి, సముద్రాల వాణి, నాయిని పార్వతి, ముడుసు ఓదెలు మద్దతు తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి శ్రీమాల ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ అల్లాడి యాదగిరి రావును, వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య లను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొద్ద బాలాజీ, మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు పూదరి సర్వేష్ గౌడ్, రామగిరి మహేందర్, యెల్మరెడ్డి సంజీవరెడ్డి, చెల్కల జితేందర్ యాదవ్, నల్లాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.



## జనం నుండి వనంలోకి..

### - సమ్మక్క సారలమ్మ లు వనప్రవేశం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రతి రెండేళ్లకోసారి భక్తుల కోసం దర్శనమిచ్చిన వనదేవతలు జనం నుండి వనంలో కి వెళ్లారు. కోరుకున్న వారికి కొంగు బంగా రమై కోరికలు తీర్చే తల్లులై... భక్తు లకు దర్శనం ఇచ్చారు. ఎత్తు బంగారాలు, తలనీలాలు సమర్పించుకొని భక్తులు కోరికలు తీర్చాలని అమ్మవార్లను వేడుకున్నారు. కోయ పూజారులు సమ్మక్క సారలమ్మ లు తీసుకెళ్లారు. తురుకల మద్దికుంట జాతర కమిటీ చైర్మన్ ముత్యాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యాల వెంకటస్వామి, కోశాధికారి కనకట్ల హనుమంతు, ఉపాధ్యక్షులు సందనవేన తిరుపతి, బ్రాహ్మణపల్లి లక్ష్మీ నరసయ్య, సహాయ కార్యదర్శి దాడి రాజయ్య, ప్రచార కార్యదర్శి చిట్టేటి రాజిరెడ్డి, చిల్లోజు రాజేశం, కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి సారయ్య, ఈదునూరి భూమయ్య , వార్డు సభ్యులు చంద్రయ్య, తిరుపతి గ్రామ పెద్దలు సంపత్ రెడ్డి , కొండ భూమయ్య, మామిడి లక్ష్మయ్య , ముక్కెర లక్ష్మయ్య, స్వామి, మొండయ్య , ఐలయ్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శీను బాబు పుట్టినరోజు వేడుకలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముత్తారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు నాగినేని జగన్ మోహన్ రావు, దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, యూత్ అధ్యక్షుడు బియ్యని శివకుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచులు తాటిపాముల వకుళారాణి శంకర్, రాపెల్లి రామన్న, గంగుల రాజలింగు యాదవ్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అనుమ సమ్మయ్య, బొల్లేని బుచ్చా రావు, చెల్కల జితేందర్ యాదవ్, గుడి కొండాల్ రెడ్డి, కె.వి చారి, బక్కతట్ల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రైతులను కాల్చి చంపిన బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చలో ఢిల్లీ కార్యక్రమాల్లో పాల్గొన్న రైతులపై బీజేపీ ప్రభుత్వం కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతుల ప్రాణాలు లెక్కచేయకుండా కార్పొరేట్ కంపెనీల దాహానికి కృషి చేస్తున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. నిరసనలలో పాల్గొంటున్న రైతులపై అనేక నిర్బంధకాండ చర్యలను బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. బీజేపీని అధికారంలోకి రాకుండా నిలువరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కోశాధికారిగా తాత రవి.

### - హర్షం వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన తాత రవి యాదవ్ ను బిజెపి రాష్ట్ర ఓ బి సి మోర్చా కోశాధికారిగా నియమించినట్లు ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నియామకపు ఉత్వరులను జారీ చేశారు. తాత రవి యాదవ్ నియామకం పట్ల తన స్వగ్రామం పెగడపల్లిలో బిజెపి కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచలుగా ఎదిగిన తాత రవి యాదవ్ నియామకం పట్ల శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షుడు చిలువేరు సంపత్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాత రవి యాదవ్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తానన్నారు. నా నియామకానికి కృషి చేసిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓడేడు గ్రామాన్ని సందర్శించిన డి ఎల్ పి ఓ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామాన్ని శనివారం సందర్శించిన డి ఎల్ పి ఓ అక్కపాక శంకర్. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీ శుభ్రత, దోమల నివారణ, తాగునీటి సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, తాగునీటికి ఎలాంటి సమస్య రాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సరీని సందర్శించి మొక్కలకు తగిన రక్షణ ఏర్పాటు చేసి బాగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎంపీడీవో జి లలిత, ఎంపీఓ వేణుమాధవ్, కార్యదర్శి పి స్వప్న పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు.

**సూర్య పెద్దపల్లి**



శ్రీపాద ట్రస్టు చైర్మన్, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ స్టేట్ కో ఆర్డినేటర్ కొండి సతీష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంకె రాంమూర్తి, బొడ్డుపల్లి సంపత్, పిఎస్ విజయ్ కుమార్, అనిల్, గుమ్మడి ప్రసాద్, దిలీప్, అభిలాష్, దర్గుల సతీష్, శ్రీనివాస్, మామిడి రాజేందర్, రమణ, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆర్థిక సహాయం.

**సూర్య పెద్దపల్లి**



పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన దారవేని రవి కుటుంబానికి గాయత్రీ విద్యానికేతన్ విధ్యార్థులు చేయుత నందించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ సూచన మేరకు విద్యార్థులు స్పందించి సేకరించిన రూ. 5 వేలు శనివారం నిరాశ్రయులైన రవి - రాజేశ్వరి లకు పాఠశాల ప్రాంగణంలో అందజేశారు. విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, రజియుద్దీన్, పిఈటి స్రవంతి పాల్గొన్నారు.




## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేక పూజలు....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మాఘ పౌర్ణమి పురస్కరించుకొని మండలంలోని దేవునిపల్లి గ్రామంలో అర్చకులు కొండపాక శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మీ నృసింహస్వామి వారికి, అమ్మవారికి పంచామృత అభిషేకాలు, నూతన వెండి వస్తువులతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట అర్చకులు లక్ష్మీనారాయణ ఉన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ప్రమాదం

**సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో కరీంనగర్, జగిత్యాల జాతీయ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. జగిత్యాల వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ తన ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళుతున్న క్రమంలో కరీంనగర్ వైపు నుండి జగిత్యాల వైపు వెళ్తున్న జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కోడూరు గ్రామానికి చెందిన మేకల మహేష్ తన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా మధురానగర్ చౌరస్తా వద్దకు రాగానే ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ఇరువురు కూడా రోడ్డుపై ఎగిరిపడ్డారు. దీంతో ఇరువురు వాహనదారులకు తల పగిలి తీవ్ర రక్తస్రావం అయింది. ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో ఇరువురిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## చొప్పదండి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా రాజు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ను శనివారం ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీగాద రాజు, ఉపాధ్యక్షులు గర్శకుర్తి భీమయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీగాద నారాయణ, కోశాధికారిగా శ్రీగాద అశోక్ లని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ నాయి బ్రహ్మణుల సంక్షేమం, సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, నాయి బ్రాహ్మణ కులస్తులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు 8000 మంది భక్తుల తరలింపు

**సూర్య, హుజురాబాద్**

దక్షిణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క జాతరకు హుజురాబాద్ నుండి 8000 మంది భక్తులను హుజురాబాద్ డిపో నుండి తరలించినట్లు డిపో మేనేజర్ సామల శ్రీకాంత్ తెలిపారు. ఈనెల 20 నుండి మేడారం జాతర కోసం హుజురాబాద్ డిపో ఆధ్వర్యంలో బస్టాండ్ లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి భక్తులను తరలించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 200 ట్రిప్పుల ద్వారా 8000 మందికి పైగా భక్తులను మేడారం తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## గొర్రెల పెంపకదారుల సహకార సంఘం నూతన కమిటీ నియామకం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో గొర్రెల పెంపకదారుల సహకార సంఘం నూతన కమిటీ నియామకం శనివారం జరిగింది. గొర్రెల పెంపకదారుల సహకార సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా గెల్లు మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా దాసరి రమేష్, కార్యదర్శిగా గెల్లు రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా దాసరి వీరన్న, గెల్లు రాజయ్య, గెల్లు వనిత, దాసరి శ్యామల లు ఎన్నికయ్యారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య మేడిపల్లి/భీమారం**

మండలంలోని ఒడ్యాడ్ గ్రామంలో శనివారం రోజు జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భీమారం,మేడిపల్లి రెండు మండలాల ప్రెసిడెంట్ లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,ఏనుగు రమేష్ రెడ్డి లు,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జెలందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉరుమడ్ల లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ పార్టీ



ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్,వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,కుంట శంకర్, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాధం వినోద్, బీ సీ సెల్ ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లచ్చా నాయక్,మాజీ సర్పంచ్ ఉరుమడ్లా నర్సయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్,చేక్కపెలీ శంకర్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,గడ్డం జీవన్ రెడ్డి,చాంద్,సయ్యద్,అజయ్, అరుణ్,చేక్కపెల్లీ సంజీవ్, బొమ్మన ప్రశాంత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీకాంత్,దువ్వాస గంగాధర్, రాజిరెడ్డి, గంగారెడ్డి లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశము కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

2024 - 25 వ విద్యా సంవత్సరమునకు గాను హైదరాబాద్ లోని పబ్లిక్ స్కూల్స్ బేగంపేట్ లో 1 సీటు, రామంతాపూర్ లో 1 సీటు కొరకు 1వ, తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశం కొరకు అర్హత గల షెడ్యూల్డ్ కులాల బాల బాలికలనుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి 1 జూన్ 2017 నుండి 31 మే 2018 మధ్యన జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000 లకు మించరాదన్నారు. పుట్టిన తేది దృవీకరణ పత్రం సంబందిత తహశీల్దారు, మున్సిపాలిటీ నుండి పొందాలన్నారు. ఆదాయం, కులము దృవీకరణ పత్రములు మీ-సేవ ద్వారా పొందాలని సూచించారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డుల జిరాక్సు ప్రతులను జతపరచాలని తెలిపారు. జిరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారిచే దృవీకరించి జత పరచాలన్నారు. దరఖాస్తు ఫారములు జగిత్యాల జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి అధికారి కార్యాలయములో ఈ నెల 24 నుండి మార్చ్ 12 వరకు కార్యాలయ పని దినములలో పొందాలని, రెండు పాసు పోర్ట్ సైజు ఫోటోలతో జిరాక్స్ ప్రతులు, ఒరిజినల్ సర్టిఫికేట్లతో 2 జతల దరఖాస్తు అదే రోజు సాయంత్రం 5 గంటల వరకు ఫారములు సమర్పించాలన్నారు. మార్చి 15 ఉదయం 11.30 గంటలకు లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడునని, గడువు తర్వాత వచ్చిన, అసంపూర్తి గా ఉన్న దరఖాస్తు ఫారములు, సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు జత చేయని యెడల అట్టి దరఖాస్తులు తిరస్కరిస్తామని తెలిపారు.

## యువకులు చెడు వ్యసనాలు వీడి క్రీడల్లో రాణించాలి.

**సూర్య,రాయికల్**



యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా సమాజ సేవకు కృషి చేస్తూ క్రీడల్లో రాణించాలని రాయికల్ తాహసిల్దార్ ఎంఏ ఖయ్యూం,ఎస్సై అజయ్ అన్నారు.రాయికల్ మండల క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ పోటీలు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడుతూ మండల క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం, అలాగే యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం శుభ పరిణామం అని ఆయన అన్నారు అనంతరం తాసిల్దార్ ఎస్సై అజయ్ మాట్లాడుతూ యువకులు క్రీడాలను సామరస్యంగా,పోటీ తత్వంతో ఆడాలని,క్రీడల్లో గెలుపోటములు సహజమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, క్లబ్ కార్యదర్శి కురుమ సుదర్శన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి గట్టు రమేష్ నరసయ్య, సాంస్కృతిక కార్యదర్శి వాసరి రవి, క్లబ్ సభ్యులు కురుమ మల్లారెడ్డి,తిరుపతి రెడ్డి,సదాశివరెడ్డి లక్ష్మీనారాయణ,ఇందూరి గంగాధర్,దాసరి గంగాధర్,పుర్రె శ్రీనివాస్,వేల్పుల గంగరాజం, ఒల్లాల రాజేందర్, పీఈటీలు బందెల శ్రీనివాస్,ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్ధిల్లా శ్రీనివాస్ బాబు జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పరీక్షల సామాగ్రిని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదవ తరగతి లో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమరాజు కనకరాజు కాంగ్రెస్ నాయకులు పార్టీ మండలఅధ్యక్షుడు చింతపంటి రామస్వామి రాష్ట్ర కమిటీ సభ్యులు గొట్టే ప్రభాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికుడు మృతి

**సూర్య కోనరావుపేట**

బీహార్ చెందిన ఓ వలస కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ శివారులోని కాటన్ మిల్లులో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.... బీహార్ రాష్ట్రంలోని జమాలాబాద్ గ్రామానికి చెందిన సుమిత్ చౌదరి (20) సుద్దాలలోని కాటన్ మిల్లులో కార్మికునిగా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం ఇదే మిల్లులో పనిచేస్తున్న చందన్ కుమార్ అనే కార్మికుడు ట్రాక్టర్ డోజర్ వెల్డింగ్ చేసేందుకు తీస్తున్న క్రమంలో గమనించకపోవడంతో సుమిత్ చౌదరికి వాహనం తగిలి ఈడ్చుకుంటు వెళ్ళింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన సుమిత్ చౌదరి ని చికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని సీఐ కిరణ్ కుమార్, ఎస్సై ఆంజనేయులు పరిశీలించారు. మృతుని సోదరుడు అజయ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఉదయనందన్ రెడ్డి

### - రూ. 25 వేల విరాళం అందజేత

**సూర్య వీణవంక**



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్తులు విరాళాలతో గ్రామంలో శనివారం నుండి గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం ప్రారంభమైంది. గ్రామస్థుల ఆహ్వానం మేరకు యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి గ్రామానికి రాగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన వంతుగా రూ. 25 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, ముడిక కుమార్, అమ్ముల రాజు, మహ్మద్ హకీమ్, రెడ్డి శరత్ రెడ్డి, మండల కొమురయ్య, గాజుల రాము, కడా రాజకొమురయ్య, బినవేన రాజయ్య, ఏడెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క ను దర్శించుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని వద్ద గల సమ్మక్క - సారలమ్మ జాతర చివరి రోజైన శనివారం మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి, మిడిదొడ్డి రాజు తదితరులు సన్మానించారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ...

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని డబ్బా గ్రామంలో ఎమ్మెల్యే సంజయ్ చోరువతో ఐదు లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు కు శనివారం ఎంపీటీసీ దేవిశెట్టి శాంతి జీవన్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంతం రమేష్, నాయకులు రాజేందర్ మహిపాల్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి లో నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని బోయవాడలో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం కళ్యాణ బ్రహ్మోత్సవాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ స్వామీ వారి బ్రహ్మోత్సవాలు ఈ రోజు నుండి మూడు రోజులపాటు జరుగుతాయని తెలిపారు. మొదటిరోజు ఈనాడు ఉదయం లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక అభిషేకం చేశామని, అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పరిమి నరసయ్య, ఆర్మూర్ నరేందర్,తోపారం రాజేందర్, ప్రొహర్ హేమచంద్ర, పల్లికొండ రాజు, ఎల్ఐసి పురుషోత్తం, నరేష్, రంజిత్ తదితర భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సాన్విలో ఉత్సహంగా ఫేర్ వెల్ హంగామా.

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల లో ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం శనివారం ఉత్సహంగా జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల కరెస్పాండంట్ ఎర్రంశెట్టి మునిందర్, డైరెక్టర్ సిరిపురం ప్రసాద్, తెలంగాణా సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్ రెండ్ల రాజేష్ లు విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఉత్సాహన్ని రేకేత్తించాయి. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అజ్జు కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి మృతి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ భర్త ఒడ్డేపల్లి భూమయ్య నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే తండ్రి సాయినాథ్ రెడ్డి, మాజీ సర్పంచులు పోతుల నర్సయ్య, సత్యనారాయణ, గ్రామ నాయకులు ఉన్నారు.

## వీణవంక మండల కేంద్రంలో జనం నుంచి వనంలోకి సమ్మక్క - సారక్క తల్లులు

**సూర్య, వీణవంక**



రెండోళ్లకోసారి వనంలోంచి జనం మధ్యకు వచ్చి నాలుగు రోజుల పాటు వైభవంగా పూజలందుకునే వనదేవతలు నాలుగోరోజు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో వనాలను వీడి జనాల మధ్యకు వచ్చిన సమ్మక్క - సారలమ్మలను దర్శించుకోవడానికి వీణవంక మండల కేంద్రంలో భక్తులు పోటెత్తారు. నేడు జాతరలో నాలుగో రోజు, గత మూడు రోజులుగా భక్తులతో పూజలను అందుకుంటున్న వనదేవతలు నేడు తిరిగి వన ప్రవేశం చేయనున్నారు. అధికారులు ముందు నుండి సూక్ష్మస్థాయిలో ప్రణాళికతో ముందుకు సాగడంతో జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగలేదు. అమ్మవార్ల దయతో భక్తులు మొక్కులు చెల్లించుకుని సంతోషంగా తిరిగి వెళ్లారని వెల్లడించారు. అందరి సహకారంతో జాతర విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పాట్లు, నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని భక్తులు పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు కనగర్తి విద్యార్థి ఎంపిక

**సూర్య,కోనరావుపేట**



రాష్ట్ర స్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు కోనరావుపేట మండలం కనగర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి లవణ్ ఎంపిక అయినట్లు జిల్లా క్రీడల సెక్రెటరీ ప్రభాకర్ తెలిపారు. గత డిసెంబర్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడని,ఈనెల 26 నుంచి 29 వరకు జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లాలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లవన్ ను స్కూల్ హెచ్ఎం వినోద్, పీఈటీ అజయ్,గ్రామస్తులు నాయకులు అభినందించారు.

# క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం.

**- జడ్ పి వైస్ చైర్మన్. సిద్ధం వేణు.**

**సూర్య.ఇల్లంతకుంట**

క్రీడలవల్ల శరీర దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. శనివారం మండలం లోని గాలిపల్లి లో ఈతరం యువజన సంఘం,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభంలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు సింగిరెడ్డి శ్యామాల దేవి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగాజ్యోతి ప్రజ్వలనను, క్రీడ పతకాన్ని ఈ తరం సంఘం అధ్యక్షులు గోవికారి నరేష్ లు ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు మాట్లాడుతూ ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడల టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకా



రులకు శరీర దారుఢ్యం,మానసిక ఉల్లాసాన్ని వ్వడం తోపాటు,స్నేహ బావంతో క్రీడలతో గ్రామాలకే పేరు తేస్తాయన్నారు. విద్యతో పాటు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.కబడ్డీ,వాలీబాల్ క్రీడా కారులతో ఇరు గ్రామాల జట్లతో సో మ్యాచ్ గా ప్రారంభంలో అతిథులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి క్రీడలను ప్రారంభించారు.కబడ్డీ 35, వాలీబాల్ 35 గ్రామాల జట్లు పాల్గొనేందుకు వచ్చినట్లు నిర్వాహక కమిటీ తెలిపుతూ నేటి (ఆదివారం)తో క్రీడలు ముగుస్తాయాన్నారు.ఈ కార్యక్రమంలోఎంఈఓ బన్నాజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని,రిటైర్డ్ ఎంఇఓ బాలనాగచారి,ప్యాక్స్ మాజీ చైర్మన్ సింగిరెడ్డి మాధవరెడ్డి,ఈతరం యువజన సంఘ వ్యవస్థాపకులు ఏంద్ర నారాయణ, మాజీ ఎంపిటిసి కేశవేణి రాజేశం యాదవ్,జవారిపేట, వంతడుపుల పిఎస్ హెచ్ఎంలు.అర్కుటి మల్లేశం, సింగిరెడ్డి జలందర్ రెడ్డి,అయ్యన్నగారి మైపాల్ రెడ్డి, సామ ఆనందరెడ్డి,పులి మధు, బుర్ర శ్రీనివాస్ గౌడ్,సుదగోని శ్రీనివాస్ గౌడ్,సంతోష్, వరుణ్, బిజెపి మండల అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, కోమ శ్రీనివాస్ యాదవ్,సీనియర్ క్రీడాకారులు, కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి,వివిధ గ్రామాల క్రీడాకారులు, నాయకులు, గ్రామస్థులు, పిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

## జనం విడిచి దేవతలు వనప్రవేశం.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో గత 4 రోజులుగా వన దేవతలైన సమ్మక్క, సారలమ్మల జాతరకు జనం లోకి వచ్చి,భక్తులచే ఘనంగా ప్రత్యేక పూజలందుకుని శనివారం రెండేళ్లకు వస్తామని వన ప్రవేశబాట పట్టిన దేవతలను పూజారులు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఘనంగా సాగనంపారు.గత బుధవారంనుండి శుక్రవారం వరకు వన దేవతలకు భక్తులు ఎత్తు బంగారం, ఎదురు కోళ్లతో ఎగరవేతతో మొక్కులు చెల్లించుకున్నారు.కోరిన కోరికేలను దేవతలు తీర్చాలని మొక్కుకున్నారు.ఇల్లంతకుంట నిర్వహణ కమిటీ మండల ప్రజలకు వన దేవతల జాతరను సహాయ, సహాకారాలు అందించి విజయవంతం చేసినందుకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రతి ఒక్కభక్తులకు కృతజ్ఞతలు తెలిపింది.



## ఇల్లంతకుంటలో డబుల్ గదుల లబ్దిదారులు రోడ్డు పైధర్నా.

**సూర్య. ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో డబుల్ గదులు మంజూరు అయ్యయాని,లబ్దిదారులకు కేటాయించాలని నిరసిస్తూ నిరుపేదమహిళలు శనివారం ఇల్లంతకుంట -సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రోడ్డుపై బైటయించి ధర్నా నిర్వహించారు.అనంతరం ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఇల్లులేని నిరుపేద్దలకు డబుల్ గదులను నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం లో అధికారులకు అర్జీ పెట్టుకొనడంతో గ్రామసభ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేశారని ఇప్పటివరకు ఇళ్లను కేటాయించి,అందజేయడం లో నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు.అద్దె ఇళ్లలో ఎన్నాళ్ళు వుండేలా చూస్తారన్నారు.గత ఎమ్మెల్యే ఏమి చేసిండు ఈ ఎమ్మెల్యే ఏమి చేస్తాడో లేదోనని ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న అధికారులు తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించి నిరుపేదలతో తహసీల్దార్ మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో దాధాపు గారు 30 కుటుంబాల మహిళలు వున్నారు.

## గ్రూప్ 1,గ్రూప్ 2 ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్టడీ సర్కిల్లో గ్రూప్ 1,గ్రూప్ 2పరీక్షలకై ఎస్సీ,ఎస్టీ, బీసీ అభ్యర్థుల పోటీ పరీక్షలకై ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు మార్చి 6 తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.100 మందికి ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని,అభ్యర్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతుందన్నారు.



## నూతన వధువరులకు"ఎంపిపి"ఆశీర్వాదం.

**సూర్య. ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన తుంకుంట దుర్గారెడ్డి కూతురి వివాహ వేడుకలో, కందికట్కూర్ గ్రామానికి చెందిన ఇల్లంతకుంట ఫ్యాక్స్ డైరెక్టర్ జంగిటి కొమురయ్య కూతురి వివాహ వేడుకల్లో శనివారం ఎంపిపి వుట్కూరి వెంకటరమణారెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుడిసేఅయిలయ్య ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సంతు గురు రవిదాస్ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



మోచి కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ సంతు గురు రవిదాస్ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మోచి కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ సంతు గురు రవిదాస్ 647వ జయంతి వేడుకలను సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించారు.సిరిసిల్ల మోచి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు అంబరాన్ని అంటాయి.నేటి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,వార్డు కౌన్సిలర్ గెంటల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గురు రవిదాస్ చిత్రపటాన్ని శోభయాత్ర నిర్వహించారు.వెంకంపేట నుండి ప్రారంభమైన శోభాయాత్ర బస్టాండ్ గాంధీచౌక్ మీదుగా అంబేద్కర్ వరకు సాగింది.ఈ కార్యక్రమం లో మోచి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓటారికారి దేవేందర్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, మోచే కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కరీంనగర్ తేజస్ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం పరీక్ష ప్యాడ్ లను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తేజస్ డిఫెన్స్ అకాడమీ క్యాంపస్ ఇంచార్జ్ గోర్రె మధుకర్, ఉపాధ్యాయులు దేవరాజు, పద్మ,తేజ తదితరులు పాల్గొన్నారు.






## కమనీయం శ్రీ వెంకటేశ్వర కళ్యాణం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు,వేద పండితులు స్వామివారి ఉత్సవ మూర్తులను వేదికపై ఉంచి వేదమంత్రోశ్చరణల మధ్య స్వామివారి కల్యాణ తంతును జరిపించారు.భక్తులు స్వామివారికి ఓడి బియ్యం, నూతన వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

**- మాజీ ఎంపీ ప్రత్యేక పూజలు...**

మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ స్టేట్ లీడర్ చల్మెడ లక్ష్మీనరసింహారావు లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రయ్య గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,మాజీ జడ్పిటిసి చెన్నమనేని శ్రీ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు సంధ్య,నాయకులు గోపు పర్శరాములు,రాజేశం గౌడ్ శివతేజ రావు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గోవిందరాజుల కళ్యాణం

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రముఖులు**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో కొలువై ఉన్న గోవిందరాజుల కళ్యాణం శనివారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది ఈ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనుగుల గ్రామ ప్రజలతోపాటు వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలకు కొదవ లేకుండా జీవించేలా స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రముఖులు కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్ర మాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్పర్సన్ అరుణ రాఘవ రెడ్డి చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ ఎంపీపీ బైరవని లావణ్య రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు మేకల ఎల్లయ్య బిజెపి పార్టీ నాయకులు సిరికొండ శ్రీనివాస్ ఫోన్ చెట్టి లోకేష్ సిర్రం తిరుపతి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎలుకల నివారణకు చర్యలు తీసుకోవాలి

**సూర్య కోనరావుపేట**

రైతులు సామూహికంగా వరి పంటలో ఎలుకల నివారణకు చర్యలు తీసుకోవాలని సకశేరుక చీడల యాజమాన్య సంస్థ, హైదరాబాద్ అధిపతి డాక్టర్ రవీంద్రరెడ్డి అన్నారు. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి లో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి అధ్వర్యంలో అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య సంస్థ సహకారంతో వరిలో ఎలుకల యాజమాన్యం నివారణకు చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలను పక్షులు, అడవి పందులు, ఎలుకలు కలుగు నష్టాలు, కలుగు యాజమాన్య పద్ధతులపై వివరించారు. వరి విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో ఎలుకల బెడద నివారణకు తగు యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఇక్కడ డాక్టర్ అరుణశ్రీ, ఏడీ భాస్కర్, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ మధన్మోహన్రెడ్డి, ఆదర్శ రైతు సోసైటీ చైర్మన్ వేణుగోపాల్రెడ్డి, రావేప్ విద్యార్థినులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు చేయించడం మనందరి సామాజిక బాధ్యత

**– జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సామాజిక బాధ్యతతో అర్హులైన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం రోజున IDOC సమావేశ మందిరంలో క్యాంపస్ అంబాసిడర్లకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కళాశాల, విద్య సంస్థలలో చదువుతున్న 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేయించాలని, మంచి వ్యక్తికి ఓటు వేసే విధంగా కృషి చేయాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అంబాసిడర్లు కృషి వలన 0.86 శాతం నుండి 3.85 శాతం వరకు యువత పేర్లు నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం 2.85 శాతం ఉందని, 4 శాతం వరకు నమోదుకు తీసుకురావాలని అన్నారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా మంచి వ్యక్తికి ఓటు వేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి చరిత్ర, ప్రజాస్వామ్యంలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజా స్వామ్యం పరిపుష్టి చేయాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. అర్హులైన వారి పేర్లను నమోదు చేయాలని అన్నారు. ఇంఛార్జి జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా నడిచే విధంగా, ఎతికల్ ఓటింగ్ జరిగే విధంగా పాటుపడాలని అన్నారు. అంతకుముందు స్వీప్ నోడల్ అధికారి కె.లక్ష్మి నారాయణ జిల్లాలోని 28 డిగ్రీ, 75 జూనియర్ కళాశాలలు, 6 ప్రొఫెషనల్ కళాశాలల్లో అంబాసిడర్ లను నియమించడం జరిగిందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మెంటర్లు, కళాశాలల అంబాసిడర్లు , తదితరులు పాల్గొన్నారు.






## సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్న డిప్యూటీ మేయర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లోని రేకుర్తిలోని సమ్మక్క సారలమ్మలను నగర డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ దంపతులు కుటుంబసమేతంగా దర్శిం చుకొని మొక్కులు చెల్లించినా రు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరి శంకర్ మాట్లాడుతూ రేకుర్తిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాలు ప్రకారం నగర మేయర్ సునీల్ రావు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సానిటేషన్, త్రాగునీరు లైటింగ్ మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ జాతర ఏర్పాట్లలో నగర పాలక సంస్థ అధికారులు, ఎండోమెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు వారి సేవలను అందిస్తున్న న్నారు. వారితో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లుగా పనిచేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, కార్పొరేటర్ ఏదుళ్ళ రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ నలువాల రవీందర్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ కళ్యాణం

**సూర్య జమ్మికుంట 1**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మల గుడి శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శనివారం వేద పండితుల మధ్య మంత్రోచ్చారణ మధ్య శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం గా నిర్వహించారు ఆలయ అర్చకులు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు శనివారం 85 వార్షికోత్సవంలోని భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవము లో ఆలయ ట్రస్టీలు అయిన కొండూరు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు భక్తులు స్వామి వారికి కళ్యాణం ను నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు సమర్పించారు ఈ కార్యక్రమం లో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగ నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ రథోత్సవం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ వారి రథోత్సవం శనివారం రోజు ఆలయ ఈవో వద్దూరి అనూష, ఆలయ ఛైర్మన్ సత్యనారాయణ రావు ఆధ్వర్యం లో వేదపండితుల సమక్షం లో చాలా ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఐ దామోదర్ రెడ్డి, ఎస్సై సందీప్ ఆధ్వర్యం లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామీ వారి దర్శనానికి క్యూ లైన్ లో రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ ఈవో వద్దూరి అనూష చేశారు. మండల వైద్య అధికారి పరమేశ్వరి ఆధ్వర్యం లో భక్తులకు వైద్య సేవలను అందించారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జిల్లా జడ్జి నీలిమ

**సూర్య మల్యాల**



పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని శనివారం జగిత్యాల జిల్లా జడ్జి నీలిమ దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషలతో వర్ధిల్లాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కథలాపూర్**



మండల ప్రజలు సుఖ సంతోషాలతో కలసి మెలసి ఉండాలని దేవున్ని కోరుకున్నానని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తాండ్రి యాల శ్రీ వెంకటేశ్వర స్వామీ, పోతారం, కలిగోట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ జాతర లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ప్రజలందరిని సుఖ సంతోషాలతో ఉంచాలని దేవున్ని కోరుకున్నానని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణ కుంభంతో ఆహ్వానించి శాలువ లతో ఘనంగా సన్మానించారు .చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారికి నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు, కాంగ్రేస్ నాయకులు పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, నాయకులు కల్లెడ గంగాధర్, పులి హరి ప్రసాద్, భైర దేవ్ యాదవ్, గోపిడి ధనంజయ్ రెడ్డి,మాజీ సర్పంచులు గడిల గంగా ప్రసాద్, ధర్మ పురి జలంధర్,ఊరుమాళ్ళ చారీ,ఆకుల సంతోష్, పానుగంటి శ్యామ్, మార్కం రాజేశం, యాగాండ్ల రమేష్ గౌడ్, మండలోజి నరేష్ చారీ, ఆమెటి ప్రేమ్,జవ్వాజి చౌదరి, జవ్వాజి రవి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యా అభినందనీయం

### - అలరించిన విస్డం "స్పర్శ" కార్యక్రమం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని అర్ అర్ గార్డెన్ లో విస్డం హై స్కూల్ స్పర్శ పేరుతో పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థుల భక్తి జానపద సామాజిక దేశభక్తి ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహాసిల్దర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యుం మాట్లాడుతు విభిన్నమైన విలువలతో కూడిన విద్య విధానం అవలంభిస్తు విద్యార్థులలో విద్యతో పాటు సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, దేశం పట్ల భక్తి,భాధ్యత లతో విలువలను నేర్పుతూ విద్యార్థులకు క్రమ శిక్షణ తో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్ బంగారు బాటలు వేస్తున్న విస్డం హై స్కూల్ రాజు రెడ్డి విద్యా విధానం అభినందనీయం అని అన్నారు. పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు పాఠశాల స్థాయి విద్యానే విద్యార్థులకు కీలకం అని ఈ చదువు ఎంత నాణ్యతగా ఉంటే విద్యార్థులు భవిష్యత్ లో అనేక రంగాలలో ఉన్నతంగా రాణిస్తారని,ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ విద్యా సంస్థ తీరు అభినందనీయం అని,విద్యార్థులు సత్య నాదెళ్ల లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని, క్రీడలతో కూడిన విద్యను అందించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సై అజయ్ మాట్లాడుతు విద్యార్థుల తల్లిదండ్రులు నిత్యం పిల్లలతో జాగ్రత్తగా వ్యవహరించాలని,వారు ఎం చేస్తున్నారు ఎలా చదువుతున్నారు అనే విషయాల శ్రద్ధగా గమనించాలని,స్మార్ట్ ఫోన్ దూరంగా ఉంచాలని ముఖ్యంగా గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను దరి చేరనివ్వ కూడదని సూచించారు. మోటివేషనల్ స్పీకర్స్ పవన్ వాబిలాల శ్రీశైలం పిల్లల పెంపకం గురించి తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి,ప్రెస్ జెఏసి అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ పై వెళుతున్న అధికారి కి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని జీఎం కార్యాలయము లో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో అర్జీ-3%ఉ% ఏ.పీ.ఏ ఏరియా సర్వేఅధికారి గా విధులు నిర్వహిస్తున్న జైనుల్లాబద్ధిన్, జీఎం సర్వే కార్పోరేట్ గా పదోన్నతి పొంది బదిలీ పై వెళు తున్న సందర్బంగా అర్జీ-3 ఇంఛార్జి జీ.ఎం నలజాల రాధకృష్ణ, లిఏ.పీ.ఏ ఇంఛార్జి జీ. ఎం కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. జీ.ఎం సర్వే గా పదోన్నతి పొందినందుకు గాను వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు పీ.ఎలీషా, సీతారామం, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్.వో. టు. జీ.ఎం జి. రఘుపతి,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట రమణ,డి.జీ.ఎం ఐ. ఈ. డి కే.చంద్రశేఖర్, ఫారెస్ట్ డి.జి.ఎం బి.కర్ణ, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటి అధికారి ఇ.లక్ష్మి నారాయణ, ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య,పర్చేజ్ అధికారి ఇ.నాగేశ్వర రావు,ఐ.టీ ఆర్.రాజేశ్వరి లతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నూరు లో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఉద్యాన పాలిటెక్నిక్, రామగిరి ఖిల్లా, సెంటినరీ కాలనీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ఈ ఎన్.ఎస్.ఎస్ శిబిరం వారం రోజుల పాటు గ్రామంలో జరుగుతుందని, దీనిలో భాగంగా వివిధ కార్యక్రమాలు రోజుకి ఒకటి చొప్పున నిర్వహిస్తామని కలశాల వైస్ ప్రిన్సిపాల్ డా. బి.నవీన్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజు ముఖ్య అతిథిగా ఎంపిపి అరెల్లి దెవక్క కొమురయ్య, ఎంపిటిసి లు చింధం మహేష్, కొప్పుల గణపతి పాల్గొని ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ను ప్రారంభించడం జరిగింది. ఎంపిపి అరెల్లి దేవక్క మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులకు సమాజం పట్ల సేవా గుణం మరియు సమాజంలో ఎలా నడుచుకోవాలో గ్రహిస్తారు అని చెప్పడం జరిగింది. తదుపరి ముఖ్య అతిథులుగా వచ్చిన ఎంపీపీ, ఎంపీటీసీలు, పంచాయితీ సెక్రటరీ, వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థులతో పాటు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులు పన్ను గ్రామపంచాయతీ ప్రజలకు మొక్కలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది రాజేష్, మనీషా, బోధనేతర సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పౌర్ణమి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయంలో మాఘి పౌర్ణమి పురస్కరించుకొని పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామున శ్యామ్ సుందర్ ఆచార్య ఆధ్వర్యంలో బాబాకు అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం హారతి అనంతరం జున్నుతల కవిత-రవీందర్ రెడ్డి, జున్నుతల ప్రవళిక-వరుణ్ రెడ్డి, దిహారెడ్డి, వినీత్ రెడ్డి అమెరికా వాస్తవ్యులు మహా ప్రసాద వితరణ(అన్నదానం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వనం రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ముప్పిడి రవీందర్, ఉపాధ్యక్షుడు కాట%శీ% సత్యం, మాజీ కార్యదర్శి కోసరాజు అనిల్ కుమార్, నాయకులు రోడ్డ బాపు ,ముస్త్యల శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు కనగర్తి విద్యార్థి ఎంపిక

**సూర్యకోనరావుపేట**

రాష్ట్ర స్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు కోనరావుపేట మండలం కనగర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి లవణ్ ఎంపిక అయినట్లు జిల్లా క్రీడల సెక్రెటరీ ప్రభాకర్ తెలిపారు. గత డిసెంబర్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడని,ఈనెల 26 నుంచి 29 వరకు జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లాలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లవన్ ను స్కూల్ హెచ్ఎం వినోద్, పీఈటీ అజయ్,గ్రామస్తులు నాయకులు అభినందించారు.

## మెట్ పల్లి లో నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని బోయవాడలో గల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని శని వారం కళ్యాణ బ్రహ్మోత్సవాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ స్వామీ వారి బ్రహ్మోత్సవాలు ఈ రోజు నుండి మూడు రోజులపాటు జరుగుతాయని తెలిపారు. మొదటిరోజు ఈనాడు ఉదయం లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక అభిషేకం చేశామని, అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పరిమి నరసయ్య, ఆర్మూర్ నరేందర్,తోపారం రాజేందర్, ప్రొహర్ హేమచంద్ర, పల్లికొండ రాజు, ఎల్ఐసి పురుషోత్తం, నరేష్, రంజిత్ తదితర భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సాన్విలో ఉత్సహంగా ఫేర్ వెల్ హంగామా.

**సూర్య,కరీంనగర్ రూరల్**

కరీంనగర్ రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల లో ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం శనివారం ఉత్సహంగా జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల కరెస్పాండంట్ ఎర్రంశెట్టి మునిందర్, డైరెక్టర్ సిరిపురం ప్రసాద్, తెలంగాణా సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్ రెండ్ల రాజేష్ లు విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఉత్సాహన్ని రేకెత్తించాయి. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అజ్జు కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి మృతి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ భర్త ఒడ్డేపల్లి భూమయ్య నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే తండ్రి సాయినాథ్ రెడ్డి, మాజీ సర్పంచులు పోతుల నర్సయ్య, సత్యనారాయణ, గ్రామ నాయకులు ఉన్నారు.

## వీణవంక మండల కేంద్రంలో జనం నుంచి వనంలోకి సమ్మక్క - సారక్క తల్లులు

**సూర్య, వీణవంక**

రెండోళ్లకోసారి వనంలోంచి జనం మధ్యకు వచ్చి నాలుగు రోజుల పాటు వైభవంగా పూజలందుకునే వనదేవతలు నాలుగోరోజు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో వనాలను వీడి జనాల మధ్యకు వచ్చిన సమ్మక్క - సారలమ్మలను దర్శించుకోవడానికి వీణవంక మండల కేంద్రంలో భక్తులు పోటెత్తారు. నేడు జాతరలో నాలుగో రోజు, గత మూడు రోజులుగా భక్తులతో పూజలను అందుకుంటున్న వనదేవతలు నేడు తిరిగి వన ప్రవేశం చేయనున్నారు. అధికారులు ముందు నుండి సూక్ష్మస్థాయిలో ప్రణాళికతో ముందుకు సాగడంతో జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగలేదు. అమ్మవార్ల దయతో భక్తులు మొక్కులు చెల్లించుకుని సంతోషంగా తిరిగి వెళ్లారని వెల్లడించారు. అందరి సహకారంతో జాతర విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పాట్లు, నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని భక్తులు పేర్కొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లోని ఒక ఇంట్లో పేకాట స్థావరంపై శనివారం రాత్రి పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద 10,500 రూపాయలు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ దాడుల్లో ఎస్సై సాంబయ్య కానిస్టేబుల్ అవినాష్, హోంగార్డులు కుమార్, రాజయ్య, రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు

## సహకార మిత్ర మోడీజీ - సహకార సంస్థల ద్వారా రైతుల ఆర్థిక సాధికారికత

**- ఎస్ఎల్ఎన్ టి డాక్టర్ శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కోఆపరేటివ్ ఉద్యమం కోట్లాది మంది జీవితాలను మార్చేందుకు ముందుకు సాగుతోందని ఎస్ ఎల్ ఎన్ టి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహకార మంత్రిత్వ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 18వేలు పీఏసీఎస్‌ల కోసం కంప్యూటరైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు.11రాష్ట్రాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార నిల్వ పథకం కింద గోదాములను ప్రారంభిస్తారన్నారు.5వందల పీఏసీఎస్‌లలో గోదాములకు ఆయన శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు.ఆహార నిల్వ పథకం కింద ఈ గిడ్డంగుల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను సరైన ధరకు,సరైన సమయంలో విక్రయించుకోవచ్చని,కంప్యూటరీకరణతో పీఏసీఎస్ పరిధి, ఆదాయం పెరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.

## ఈనెల 26న తనుగుల - విలాసాగర్ అండర్ పాస్ పనులను వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**- బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జమ్మికుంట మండలంలోని తనుగుల-విలాసాగర్ రైల్వే ఎల్ సి నంబర్ 26 వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులను ఈనెల 26 సోమవారం రోజుల దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. అమృత్ భారతదేశం పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల పునరావృద్ధి , రోడ్డు ఓవర్ బ్రిడ్జి , అండర్ పాస్ ల పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఉదయం 10:30 గంటలకు వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ప్రధాని వర్చువల్ గా శంకుస్థాపన చేసే పనుల్లో జమ్మికుంట మండలంలోని తనుగుల- విలాసాగర్ అండర్ పాస్ ఉందన్నారు. అండర్ పాస్ నిర్మాణం తో ప్రజలకు, రైతులకు వ్యాపారస్తులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

## 317 జీవో పైన ప్రభుత్వం సబ్ కమిటీ వేయడం హర్షనీయం

**- సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్**

**సూర్య, గన్నేరువరం**

తెలంగాణ నూతన ప్రభుత్వం 317 జీవో పైన ముగ్గురు మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దుల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ సబ్ కమిటీ వేయడం హర్షనీయం అని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. శనివారం గుండ్లపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల లోపే ఉద్యోగ ఉపాధ్యాయులకు గుది బండగా మారిన 317 %+ూ% ను పూర్తిగా అధ్యయనం చేసి జీవో370 గురి అయిన ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని కోరారు.ఈ సబ్ కమిటీ రిపోర్ట్ కోసం తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సలహాలు ,సూచనలు తీసుకోవాలని అన్నారు. 317 జీవోతో సిపిఎస్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఈ సబ్ కమిటీతో 317 సిపిఎస్ ఉద్యోగులకు లాభం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాను ప్రాతిపదికన చేసుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీలు అవకాశం ఇవ్వాలని అలా అయితేనే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ సబ్ కమిటీ వేయడంతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని ఉద్యోగులందరూ ఆశిస్తున్నారని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టాలని కోరారు.